మన తెలంగాణ హైదరాబాద్

బొల్లారం డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

మన తెలంగాణ/అల్వాల్ : అల్వాల్ సర్కిల్ మచ్చ బెల్లారం డివిజన్లో గురువారం కార్పొరేటర్ రాజేంద్రనాథ్ పాదయాత్ర చేశారు. తుర్కపల్లి కాలనీలో సిసి రోడ్డు పనులను పరిశీలించారు. కాలనీకి ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు బస్తీల వెళ్తుంది. బాక్స్ డ్రెయిన్ పూర్తిచేసుకుని ఇప్పుడు పక్క సిసి బిట్లు పూర్తయ్యాయి. 300 మీటర్ల రోడ్డు పొడవు కోసం మొత్తం 37.4 లక్షలు. జీహెచ్ఎంసీ ఎంజీ అధికారులు డి ఈ మహేశ్, ఏఈ రవళి, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు. కాంగ్రెస్ బృందం సురేందర్‌రెడ్డి, ఆనంద్, రమేష్, బాల్‌రెడ్డి, లడ్డు, వెంకట్, సత్యనారాయణ, శోభన్, రాజు, రఘు, విష్ణు వీవీఆర్, దేవా, నర్సింగ్, కొండయ్య, బాబులు, రాము, శ్రీకాంత్, బబ్బి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మన తెలంగాణ/నేరేడ్ మెట్: తాగు నీటి సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. గురువారం ఆమె, సైనిక్ పురిలోని జలమండలి కార్యాలయానికి వెళ్లి, జీఎం సునీల్ కుమార్‌కు కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆనంద్ బాగ్, లక్ష్మీ నగర్, చంద్రగిరికాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ కాలనీలకు డిఫెన్స్ కాలనీ నుంచి 4, 5 రోజులకోసారి గోదావరి నీటిని సరఫరా చేస్తున్నారని చెప్పారు. కానీ సరిపడినంత నీటిని సరఫరా చేయక పోవడంతో స్థానికులకు నీటి కొరత ఏర్పడిందన్నారు. ఇకనైనా నీటి సరఫరాకు తగిన చర్యలు తీసుకో వాలని ఆమె కోరారు.

దత్తాత్రేయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్

మన తెలంగాణ/బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ దత్తాత్రేయ నగర్ కాలనీలో 89.50 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్. మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమం రెండు తమకు సమ ప్రాధాన్యతని కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. కాలనీ ప్రెసిడెంట్ తిరుపతి రావు మాట్లాడుతూ యంగ్ డైనమిక్ మేయర్, డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ నాయకత్వంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది. అభివృద్ధిలో భాగంగా మా దత్తాత్రేయ నగర్ కాలనీలో 87 తో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషం ఉందని యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మూడో డివిజన్‌ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయగలరని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,దత్తాత్రేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు తుషార్ మెహేత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాశంకర్, జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ శంకర్ బాబు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ శరణప్ప, ట్రెజరర్ లక్ష్మీ కుమార్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ప్రశాంత్ మరియు రాజేంద్ర కుమార్, కాలనీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రెడ్డి, రావుల రాజు యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అభిషేక్ జి.సైదులు, పి.సైదులు,క్రాంతి చారి, వై ఎల్ వి రమణ, కాలనీ మహిళా మణులు మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా 44వ వార్షిక క్రీడా దినోత్సవం

మన తెలంగాణ/హిమాయత్‌నగర్ : ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ 44వ వార్షిక క్రీడాదినోత్సవం పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా(రిటైర్డ్)ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల డైరెక్టర్ మణికొండ ప్రార్థనతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా సిబిఎస్‌ఈ విద్యార్థులు నమో నమో శంకర నృత్యం,ఎస్ఎస్సి విద్యార్థులు యోగా కరాటే ప్రదర్శనలు చూపరులను కనువిందుచేశాయి. ఈ కార్యక్రమంలో ఓయూ ఎడ్యూకేషన్ ఫ్యాకల్టీ డీన్ సీనియర్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్, సిబిఐటి మాజీ ప్రిన్సిపల్, డైరెక్టర్ డా.ఐ.రామచంద్రారెడ్డి, మేనేజర్ హైఖేల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వివిధ క్రీడాల్లో ప్రతిభ కనపరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసి అభినందించారు.

మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించాలి

- జాజుల శ్రీనివాస్ గౌడ్
- కాంగ్రెస్‌కు రెడ్లపై ప్రేమ ఉంటే ప్రస్తుతం ఉన్న రెడ్ల స్థానంలో కొత్త రెడ్లకు అవకాశం కల్పించాలి

మన తెలంగాణ/హిమాయత్‌నగర్ : త్వరలో జరుగనున్న మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించాలని, లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రివర్గ కుర్చులో ఎవరి దమాషా ప్రకారం వారికి అవకాశం కల్పించి సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ పార్టీ పాటించాలని కోరారు. రాష్ట్రంలో అర శాతం, ఐదు శాతం ఉన్నవారికి 60 శాతం పదవు లు కట్టబెట్టి, 90శాతం ఉన్నవారికి 20 శాతం రాజకీయ పదవులు కట్టబెట్టడం సామాజిక న్యాయం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో సిఎంతో సహా ఐదుశాతం ఉన్న వారికి నలుగురు ప్రాతినిధ్యం వహిస్తే అరశాతం ఉన్న వెలుమలకు ఒకరు,రెండు శాతం ఉన్న బ్రాహ్మణుల కు ఒకరు, రెండు శాతం ఉన్న కమ్మలకు ఒకరు చొప్పున మొత్తంగా తొమ్మిది శాతం ఉన్న అగ్రకులలకు ఏడుగురికి అవకాశం కల్పించారని, 60శాతం ఉ న్న బిసిలకు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీల ఒక్కరికి మంత్రులుగా అవకావం కల్పించారని, కానీ బిసిలలోని ఇతర కులాలకు అవకాశం ఎందుకు కల్పించ డం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కులగణన చేసి ఎవరి వాటా వారికి దక్కాలని గొంతెత్తి నినాదిస్తుంటే ఇక్కడ జిల్లాలో రెడ్లకు మంత్రి పదవులు కట్టబెట్టాలని చూడడం దేనికి సంకేతమని ప్రశ్నించా రు. కాంగ్రెస్ పార్టీకి రెడ్లపై ప్రేమ ఉంటే ప్రస్తుతం ఉన్న రెడ్ల స్థానంలో కొత్త రెడ్లకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కకు ప్రేమ్‌సాగర్‌రావుపై ప్రేమ ఉంటే అదే సామాజిక వర్గాన్కి చెందిన జూపల్లి స్థానంలో ప్రేమ్ సాగర్‌ను నియమించాలని, ముఖ్యంగా చేనేత జౌళి శాఖ, ఎక్సైజ్ శాఖలను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో బిసి కుల సంఘాల నాయకులు కుందారం గణేష్‌చారి, బాలగొని బాలరాజు గౌడ్, తాటికొండ విక్రం గౌడ్,డి.మల్లయ్య, ఎలుకట్టి విజయ్‌కుమార్, బలు వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

మెరుగైన వసతుల కల్పనకు ప్రాధాన్యత : ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

మన తెలంగాణ/విద్యానగర్ : పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతుల కల్పన కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ చెప్పారు. అభివృద్ధి పనులు సకాలంలో నాణ్యతగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. రాంనగర్ డివిజన్ సోప్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో మురుగు నీటి పైప్ లైన్లు, ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద మంచి నీటి పైప్ లైన్ ఆధునీకరణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ రవిచారితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. మురుగు నీటి లీకేజీలను శాశ్వతంగా పరిష్కరించేందుకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఆయా బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడి సమస్యలను స్థానిక ప్రజలనుంచి అడిగి తెలుసుకున్నారు. ముఠా జయసింహ, డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్‌ఛార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, జై దేవ్, శివ యాదవ్, ముదిగొండ ము రళి, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సందీప్, వాటర్ వరక్స్ మేనేజర్ జ్యోతి పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

15న అపర్ణ పాల్మ్ గ్రో కాలనీ జనరల్ బాడీ మీటింగ్

మన తెలంగాణ/కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంప ల్లి మున్సిపల్ పరిధి అపర్ణ పాల్మ్ గ్రో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 సంవత్సరపు 20వ జనరల్ బాడీ మీటింగ్ డిసెంబర్ 15వ తేదీ ఆ దివారం ఉదయం 10 గంటలకు అసోసియేషన్ ఆఫీస్ వద్ద జరుగును. కావున ప్లాట్ ఓనర్లు, కాలనీ వాసులు ప్రతి ఒక్కరు పాల్గొని సమస్యలపై చర్చించాల్సిందిగా అపర్ణ పాల్మ్ గ్రో ప్రెసిడెంట్ సంగీత రెడ్డి, కమిటీ సభ్యులు కోరుతున్నారు.

రైల్వే సంచాలన్ భవన్‌లో విజయ పార్లర్ ప్రారంభం

మన తెలంగాణ/తార్నాక : విజయ తెలంగాణ డెయిరీ పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేందుకు పార్లర్‌లను ఏర్పాటు చేస్తున్నామని విజయ తెలంగాణ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ మెరకు గురువారం ఆయన సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే సంచాలన్ భవన్లో విజయ డెయిరీ పార్లర్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మాలిని జైన్, సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేశ్ కుమార్ జైన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విజయ డెయిరీ గత ఆరు దశాబ్దాలుగా రైల్వేలతో స్నేహపూర్వక సంబందాన్ని కొనసాగిస్తుందని గుర్తు చేశారు. విజయ డెయిరీ పార్లర్‌లను సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, కాజీపేట, వరంగల్ వంటి ప్రదాన రైల్వే స్టేషన్లో విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో చెర్లపల్లి రైల్వే స్టేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రదేశాల్లో సేవలను విస్తరించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మీపై, కార్పొరేటర్‌గా తనపై ఉంది
- రివ్యూ మీటింగ్‌లో బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి

మన తెలంగాణ/కాచిగూడ: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం డివిజన్ పరిధిలోని శారదనగర్ కమ్యూనిటీ హాల్‌లో అన్ని శాఖల అధికారుల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు డివిజ న్ లో ఉన్న పలు స మస్యలపై కార్పొరేటర్ ఆరా తీశారు. అనంతరం కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ. డివిజన్ లో ప్రతి విభాగంలో సమస్యలే ఉన్నాయని, ఏ శాఖ కూడా సరిగ్గా పనులు చే యడం లేదు, ఇందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్రీట్ లైట్స్ సమస్య, ఎల క్ట్రికల్ సమస్య, శానిటేషన్ సమస్య, పొల్యూషన్ వాటర్ సమస్య, ఇలా చెప్పుకుంటేపోతే అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఓయూ పరిధిలోని మోహిని చెరువు నుంచి దోమలు, పాములు, మురుగు వాసనలపై మల్లికార్జుననగర్ బస్తివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వాటన్నిటిని సంబంధిత సిబ్బందికి కాలనీల వారీగా తెలియజేసి వాటిని వీలైనంత త్వరగా పరిష్కారించాలాని లేనిచో, శాఖప రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులుగా మీపై, కార్పొరేటర్‌గా తనపై ఉన్నాయన్నారు. పని చేయాలని లేని పరిస్థితుల్లో అధికారులపై తప్పక చర్య లుంటాయని ఘాటుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, వాటర్ వరక్స్ డిఈ విష్ణువర్ధన్ రావు, ఏఈ మహమ్మద్ మజీద్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, జిహెచ్ఎంసి డిఈ ప్రశాంతి, ఏఈ మనీషా, వర్క్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, గోవిందా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గెలుపు ప్రతి కార్మికుడి గెలుపు

- సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శంకర్రావు
- రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో విజయ దంకా మ్రోగించిన మజ్దూర్ యూనియన్



మన తెలంగాణ/మారేడుపల్లి : రైల్వేలో గత కొద్దీ రోజుల క్రింతం నిర్వహించిన గుర్తింపు ఎన్నికలలో దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా మజ్దూర్ యూనియన్ విజయదంకా మ్రోగించింది తన సమీప ప్రత్యర్థి అయినా ఎంప్లాయిస్ సంఘ్ పైన 3105 ఓట్ల ఆధిక్యంలో కొనసాగింది మజ్దూర్ యూనియన్ కు 32371 ఓట్లు సాధించడం జరిగింది మజ్దూర్ యూనియన్ పైన అపారమైన నమ్మకంతో ఓట్లు వేసిన రైల్వే కార్మికులకు మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర్ రావు ధన్యవాదములు తెలిపారు సికింద్రాబాద్ జోన్ అన్ని డివిజన్ కన్న మజ్దూర్ యూనియన్ కు సికింద్రాబాద్ డివిజన్ ఉద్యోగులు భారీ ఆధిక్యం అందించారు. సుమారు 2663 ఫై చిలుకు ఆధిక్యం మజ్దూర్ యూనియన్ సాధించింది ఓట్ల లెక్కింపు అనంతరం మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యాలయం నుండి లేఖ భవన్, రైల్ నిర్మాన్ భవన్, హైదరాబాద్ భవన్, సంచలన్ భవన్ మీదుగా రైల్ నిలయం వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.. ఏ అభిమానులు బాణ సంచా కాల్చారు అభిమానులు దాన్సులతో ఆదరగొట్టారు. ర్యాలీ సందర్భంగా పలువురు ఉద్యోగులను కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ అసిస్టెంట్ జోనల్ సెక్రెటరీ ఉదయ భాస్కర్, సరోజినీ రెడ్డి, పిల్లల మర్రి రవీందర్, భాజబాబ, సంజీవయ్య, సిసియాస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి, వైస్ ప్రెసిడెంట్ రాంమ్మోహన్ ముదిరాజ్, నాగలక్ష్మి, యుగంధర్ యాదవ్, వినయ్, అర్జున్, సునీల్, రాజేందర్, శ్రీనివాస్, రాకేష్, రాజేష్, రంజిత్, సరిత, అంజియాదవ్, సీనయ్య తదితరులు పాల్గొన్నారు. జెండా గుర్తుకు ఓటు వేసి గెలిపించిన ప్రతి కార్మికుడికి ధన్యవాదాలు తెలుపుతున్నారని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శంకర్రావు తెలిపారు. ఈ గెలుపు ప్రతి కార్మికుడి గెలుపొని, ప్రతి కార్మికుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షమున ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క సెక్షన్ 7 యొక్క విషయానికి సంబంధించినది
మరియు
జస్ట్ మేహా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారిపై ఫైల్ చెయ్యబడిన పిటిషన్ యొక్క విషయానికి సంబంధించినది
మధ్య
కంపెనీ పిటిషన్ (ఐబి) నం. 138 ఆఫ్ 2024
పిటిషనర్ నోటీసు
25 అక్టోబర్, 2024న నం. 9, ఎంటి నగర్, ఫస్ట్ స్ట్రీట్, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, కోయంబత్తూర్, తమిళనాడు - 641607 ("పిటిషనర్") వద్ద తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉంది. ఓంకార అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓంకార మిడిల్ 10/2022-23 ట్రస్ట్ యొక్క ఒక ట్రస్టీ హోదాలో) దాఖా సిపి (ఐబి) నం. 38 ఆఫ్ 2024 కలిగిన జస్ట్ మేహా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారిపై కార్పొరేట్ దివాలా తీర్మాన ప్రక్రియ యొక్క అమలు కొరకు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క సెక్షన్ 7 క్రింద ఒక పిటిషన్ సమర్పించబడినది మరియు సదరు పిటిషన్ జనవరి 3, 2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ (కోర్ట్ హాల్ నం. 11) సమక్షమున హియరింగ్ కొరకు ఫిక్స్ చెయ్యబడినది. సదరు పిటిషన్‌ను సమర్థించే లేదా వ్యతిరేకించే ఎవరైనా వ్యక్తి "పిటిషన్ యొక్క హియరింగ్ కొరకు ఫిక్స్ చెయ్యబడిన తేదీకి రెండు రోజుల ముందుగా" సదరు పిటిషనర్ యొక్క న్యాయవాదికి లేదు విధంగా తన పేరు మరియు చిరునామాతో తన దాఖా కాపీ లేదా తన న్యాయవాది దాఖా కాపీ సంతకం చెయ్యబడి తన అభిప్రాయంతో కూడిన సదరు నోటీసును పిటిషనర్ యొక్క న్యాయవాదికి పంపవలెను. సదరు పిటిషన్ నందు అతని వ్యతిరేకతకు సంబంధించి మరియు అలాగే సదరు వ్యతిరేకతకు గల కారణములను పేర్కొనలేదా అతని అభిప్రాయానికి యొక్క ఒక కంపెనీ సదరు నోటీసుతో అతనరవరమైన రిజిస్ట్రార్ యొక్క రికార్డులపై కానానుకుడే ఎవరైనా వ్యక్తికి దగువ సంతకంచారుని ద్వారా పిటిషన్ యొక్క అరీరి సమర్పించవలం జరుగుతుంది.
డిసెంబర్ 12, 2024
సం/-
ఎమిలి. భవ్య మోహన్
అడ్వకేట్ ఫర్ పిటిషనర్ (సాలిసిటర్స్ అండ్ అడ్వకేట్స్)
పిటిషనర్ కొరకు న్యాయవాది
202 అంతస్తు, 909 లావెల్లి, ఆశోక్ నగర్, లావెల్లి రోడ్, బెంగళూరు - 560001.
ఫోన్: +91 8046462300

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : IBRAHIMPATNAM
O.S. NO. 349 OF 2024
Between:
1. Smt. G. Padma, W/o. Narsimha, D/o. Late Kappati Ramulu, Aged about 46 years, Occ: Housewife, R/o. H.No. 6-54, Bairagiguda Village, Kandukur Mandal, Ranga Reddy District, Telangana - 501 359.
2. Smt. Ragani Malamma, W/o. Chinna Yadaiah, D/o Late Kappati Ramulu, Aged about 45 years, Occ: Housewife, R/o. H.No. 3-108, Anajpur Village, Abdullapurment Mandal, Ranga Reddy District, Telangana - 501 512.
3. Smt. Pole Nagamani, W/o. Venkatesh, D/o. Late Kappati Ramulu, Aged about 38 years, Occ: Housewife, R/o. 3-6/2, Mukunoor Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, Telangana - 501 506. ...Plaintiffs
And
1. The Tahasildhar, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, TS - 501 506.
2. All Concern ...Defendants
To, All Concern,
Please take Notice that the Plaintiffs have filed a Suit in OS No. 349 of 2024 on the file of the Hon'ble Principal Junior Civil Judge, Ibrahimpatnam to declare the Plaintiffs as the legal heirs of deceased Kappati Anjaiah s/o Late Kappati Ramulu, who died on 18-03-2021, in respect of All Schedule All the piece and parcel of the house bearing Door No. 7-79, admeasuring 110 sq. yards with buildup area 153 Sq. feet situated at Dandumailaram Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District bounded and by: North: House of Shanthamma, South: Road, East: House of Prameela and West: House of Buchaiah,
If any objection or interest in the above matter may appear before the Hon'ble Principal Junior Civil Judge, Ibrahimpatnam, either in person or through pleader on 08-01-2025, at 10:30 AM, failing which the Hon'ble court shall proceed with the matter and pass appropriate order/s as per Law.
//BY ORDER OF THE COURT//
Place: Maheshwaram, P. ASHOK,
Date: 13-12-2024 Advocate,
Office: H.No. 10-67, Opp. MRO Office, Maheshwaram, R.R. District. - 501359.
Cell: 9848721918, 9502771513

PUBLIC NOTICE
General Public is hereby informed that my clients Syed Anwar S/o. Syed Haneef & Md Azhar Khan S/o. Late Md Sardar Khan residents of Hyderabad intend to purchase property from Smt. SHABHANA BEGUM W/o. Sri MD. IHRAHIM, R/o. Hythabad Village, Shabad Mandal, RR Dist bearing Doc.No.6289/2015 regd at SRO Shamshabad of Plot No.70 admeasuring 228.79 Sq.Yds. in Sy.No.202 situated at M.V.J. Ventures, Hythabad Village & Gram Panchayat, Shabad Mandal, RR Dist& bound on N:30 ft Road, S: Plot No.71, E:25 ft Road, W: Plot No.69 alongwith RCC skeleton structure. My clients have paid advance towards the sale consideration.
Further the Vendor has lost the above mentioned original Sale Deed Doc.No. 6289/2015 during house shifting & has obtained Certificate for Missing Title Deed from Shabad PS dt. 29 Nov 2024.
If anyone is having any type of objection or any claim towards the above property may contact with original documents within (3) days of this publication or else my clients will proceed with the registration and it shall be deemed that if at all any claim/ charge/ leinetc subsists towards the above property, the same has been waived off or there remains no claim at all.
MOHD. LATEEF KHAN,
B.Ed., M.A.(MCJ), LL.B.
ADVOCATE,
9-5-44/18/G1, Anjaiahnagar,
Hashmatpet, Secunderabad 500009

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
S.O.P NO. 152 OF 2024
Between
Saroja Sankaran & 2 Others ...Petitioners
And
The Bandhan Mutual Fund & Another ...Respondents
To
ALL CONCERNED
This is to bring to the notice of the general public that the Petitioners Mrs. Saroja Sankaran & 2 others have filed the OP against The Bandhan Mutual Fund and All Concerned for the grant of the Succession Certificate in respect of the amounts lying to the credit of Mutual Funds with The Bandhan Mutual Fund vide Folio No. 851167 in the name of Late Nandakumar Sankaran. If any member of the general public have any objection with respect to the grant of the said succession certificate, they are required to appear in person or through a duly appointed advocate before the Hon'ble I Senior Civil Judge, City civil Court, Hyderabad on28-01-2025 at 10:30 Am and place their objections, if any. In absence thereof, the Hon'ble court shall proceed to decide the matter based on the material available on record.
//ISSUED UNDER ORDER OF THE COURT//
Sd/- M. Narsimha Reddy,
Advocate
201-202, D.No.3-5-874/A, RK Vipanchi Estates, Hyderguda, Hyderabad-500029.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S.No.877 of 2024
Between:-
Kusunuri Uday Shankar ...Plaintiff
And
The Tahsildhar, Qutbullapur Mandal, Medchal Malkajgiri District & Anr ...Defendants
Whereas my clients Kusunuri Uday Shankar, S/o: Late K. Venkateshwar Rao, Aged about 43 years, Occu: Pvt Employee, R/o: Plot No. 60-61, 65, 66, Flat No.103, 1st Floor, Sai Green Brundavanam, Near Kakatiya Hills, Pragathi Nagar, Bachupalli, Qutbullapur Mandal, Medchal Malkajgiri District has filed the above case for Declaration of legal heir to late K Sireesha.
The above case is posted on 24.12.2024. If anyone has objections in declaring my clients Kusunuri Uday Shankar as legal heirs to late K Sireesha, you are hereby requested to appear on 24.12.2024 before Hon'ble II Additional Junior Civil Judge, Medchal Malkajgiri District at Medchal at 10.30 am., in person or by an Advocate. In failure, the matter will be decided exparte in your absence.
By order of the court.
Karra V V S N Murthy
Advocate
402, 4th Floor, Orion Plaza, Road No.3, Banjara Hills, Hyderabad-32
Cell No. 9441670405
Email: karraassociates2020@gmail.com

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.No. 693 OF 2021
BETWEEN::
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2,JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its POA Holder and Debt Service Manager, Mr. Satish Kumar M. S/o. M. Thirupati Rao. Aged 47 years, Occ: Debt Service Manager, R/o. Hyderabad ...Plaintiff
AND
Santhosh Miryala
To.
Santhosh Miryala
S/D/W/o. Krishnaiah Miryala
Aged about: 45 years, Occ: Private Employee, R/o: P. No. 181, 182, 125, AN Sy. No. 45(P), Kondapur, Hyderabad- 500084 ...Defendant
The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 06-01-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.
BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj B